మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 28.1.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 213 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

మంగళవారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-09. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత ఋతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: చతుర్దశి రాత్రి 7-36 వరకు. నక్షత్రం: పూర్వాషాఢ ఉదయం 8-59 వరకు, తదుపరి ఉత్తరాషాఢ. వర్జ్యం: సాయంత్రం 4-45 నుంచి సాయంత్రం 6-19 వరకు. రాహుకాలం: పగలు 3-18 నుంచి సాయంత్రం 4-43 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-05 నుంచి ఉదయం 9-50 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-12 నుంచి పగలు 12-03 వరకు. అమృతకాలం: రాత్రి 2-06 నుంచి రాత్రి 3-39 వరకు.

**అక్రమ వలసదారుల ఏరివేత మొదలు**



న్యూయార్క్, న్యూజెర్సీలో ప్రార్థనా మందిరాల్లో సోదాలు

సిక్కు సంఘాల నిరసన › 7

**పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..**

## టింగ్..టింగ్.. వెయిటింగ్!

ఆదివారం అర్ధరాత్రి నుంచే రైతుభరోసా డబ్బులు ఖాతాల్లో పడుతాయని, సెల్‌ఫోన్లు మోగుతాయని సీఎం రేవంత్ చెప్పిన నేపథ్యంలో.. పెట్టుబడి సాయం జమ చేస్తారే మోనని రైతులు ఎదురుచూశారు. రుణమాఫీ కాకపోవడంపై విన్నవించేందుకు జగిత్యాల కలెక్టరేట్‌కు వచ్చిన లక్ష్మీపూర్ రైతులు ఇలా భరోసా మెసేజుల కోసం తమ ఫోన్లు చెక్‌చేస్తూ కనిపించారు.



# భరోసాపై భంగపాటే!

**పెట్టుబడి సాయం మరింత ఆలస్యం..తొలిరోజు పైలట్ గ్రామాలకే!**

- నిరుపయోగ భూముల లెక్క తేల్చడంలో గందరగోళం
- 26 నుంచే రైతుభరోసా అమలుచేస్తామన్న సర్కారు
- మిగిలిన గ్రామాలకు ఎప్పుడిస్తారో చెప్పని ప్రభుత్వం
- పూర్తికాని భూముల సర్వే.. డాటా ఎంట్రీలోనూ జాప్యం
- ఆ భూములను ఫ్రీజ్ చేస్తేనే రైతుభరోసాకు లైన్‌క్లియర్
- సీఎం చెప్పినట్టు భరోసా కోసం 2 నెలలు ఆగాల్సిందేనా?
- 577 గ్రామాల రైతులకు రూ.569 కోట్లు జమ: తుమ్మల

హైదరాబాద్, జనవరి 27(నమస్తే తెలంగాణ): రైతు భరోసా పథకం కింద రైతులకు అందజేసే పంట పెట్టుబడి సాయం పంపిణీ మరింత ఆలస్యమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. నిరుపయోగమైన భూములు, రైతుల వివరాల సేకరణలో గందరగోళమే ఇందుకు కారణమనే అభిప్రాయం వ్యవసాయశాఖ వర్గాల్లో వ్యక్తమవుతున్నది. ప్రభుత్వం చేసిన ప్రకటన ప్రకారం ఈ నెల 26 నుంచి రాష్ట్రంలోని రైతులందరికీ రైతుభరోసా పంపిణీ ప్రారంభం కావాల్సి ఉన్నది. కానీ, రైతుభరోసాపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రుల మాటలు ఉత్తవేనని తేలిపోయింది. సోమవారం కేవలం మండలానికి ఒక్క గ్రామంలో మాత్రమే రైతుభరోసా పంపిణీ చేసింది. ఈ గ్రామాల్లోనూ రైతులందరికీ కాకుండా కొంతమందికి మాత్రమే ఇచ్చి, మిగిలినవారికి మొండిచెయ్యి చూపినట్టు తెలిసింది. రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన గ్రామాల రైతులకు రైతుభరోసా ఎప్పుడు వస్తుందనే అంశంపై స్పష్టత కరువైంది. దీనిపై ప్రభుత్వం కూడా ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. రైతుభరోసా పంపిణీకి భూముల సర్వే అడ్డంకిగా మారినట్టు తెలిసింది. సాగుచేయని భూములపై సర్వే ముగియకపోవడం, ఆ వివరాలను ఎంట్రీ › 3వ పేజీలో

## నేడు నల్లగొండలో రైతు మహాధర్నా

క్లాక్‌టవర్ వేదికగా నిరసన.. పాల్గొననున్న కేటీఆర్

ధర్నా ఏర్పాట్లు పరిశీలించిన బీఆర్‌ఎస్ నేతలు › 2

## ఆత్మహత్యలపై అధ్యయనం

నేడు నల్లగొండలో బీఆర్‌ఎస్ రైతు కమిటీ పర్యటన

ఏడాదిలో ఉమ్మడి జిల్లాలో 25 మంది బలవన్మరణం

క్షేత్రస్థాయిలో పరిశీలించనున్న బీఆర్‌ఎస్ నేతలు

బాధిత కుటుంబాలతో మాట్లాడి ఓదార్పు › 2

# ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఆత్మహత్య

**జాబితాలో పేరు లేదని ఉరేసుకున్న యువకుడు**

**కాల్వశ్రీరాంపూర్ మండలం కిష్టంపేటలో ఘటన**

**లిస్ట్‌లో కొడుకు పేరు రాలేదని ఆగిన తండ్రి గుండె**

**ఖమ్మం రూరల్ మండలం తెల్దార్‌పల్లిలో విషాదం**

**ఒకే ఇంటి నంబర్‌పై నలుగురికి ఇండ్ల మంజూరు**

**జనగామలో కలెక్టర్‌కు ఇంటి యజమాని ఫిర్యాదు**

**నాకు ఇందిరమ్మ ఇల్లు రాకపోతే నిన్ను చంపేస్తా!**

**పంచాయతీ కార్యదర్శికి కాంగ్రెస్ కార్యకర్త బెదిరింపు**



ఆత్మహత్య చేసుకున్న ప్రభాకర్ (ఫైల్)

ఇందిరమ్మ ఇండ్లు అందేది ఎందరికో గాని, అవి రాకముందే పథకంపై గందరగోళం నెలకొన్నది. ఓవైపు జాబితాలో అవకతవకలు చోటుచేసుకోవడం, అనర్హులను ఎంపిక చేయడంపై విమర్శలు వస్తుండగా.. మరోవైపు జాబితాలో తమ పేరు రాకపోవడంతో ఆశలు పెట్టుకున్న పేదలు ఆందోళనకు గురవుతున్నారు. సొంతింటి కల ఇక నెరవేరదేమోనని కలత చెంది పెద్దపల్లి జిల్లా కిష్టంపేటలో ఒకరు ఉరివేసుకోగా, కొడుకుకు ఇల్లు మంజూరుకాకపోవడంతో ఖమ్మం జిల్లా తెల్దార్‌పల్లిలో ఓ తండ్రి గుండె ఆగింది. సందట్లో సడేమియాగా మున్సిపాలిటీల్లో ప్రత్యేకపాలన మొదలైన తొలిరోజే ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేర్లు ఎక్కిస్తామని చెప్పి ఏకంగా లంచాలకు తెరలేపి ఓ అధికారి ఏసీబీకి పట్టుబడటం కలకలం రేపింది. జనగామలో తన ఇంటి నంబర్‌పై నలుగురికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో యజమాని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. › 3



ఏసీబీకి చిక్కిన మున్సిపల్ వార్డు అధికారి వినోద్‌కుమార్

## ఇందిరమ్మ ఇంటికి లంచం

ఏసీబీ వలలో సత్తుపల్లి మున్సిపల్ వార్డు అధికారి

'ప్రత్యేక' పాలన మొదలైన రోజే ఉద్యోగి అవినీతి › 3

# పల్లి ధరపై లొల్లి

**మద్దతుధరపై భగ్గుమన్న అన్నదాతలు.. ఒక్క రోజులోనే ధర 3 వేలు తగ్గడంపై ఆగ్రహం**

**అచ్చంపేట మార్కెట్‌లో ఫర్నిచర్ ధ్వంసం.. సెక్రటరీతోపాటు చైర్‌పర్సన్ భర్తపై దాడి**

అచ్చంపేట/అచ్చంపేటటౌన్/కల్వకుర్తి రూరల్, జనవరి 27: పల్లీకి మద్దతు ధర దక్కకపోవడంతో కడుపు మండిన రైతులు సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మార్కెట్ కార్యాలయంపై దాడి చేశారు. మార్కెట్ సెక్రటరీతోపాటు చైర్‌పర్సన్ భర్తపైనా దాడికి దిగారు. కార్యాలయంలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. కల్వకుర్తిలోనూ రైతులు ఆందోళనకు దిగారు. రైతుల కథనం ప్రకారం వివరాలు ఇలా.. సోమవారం అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌కు అచ్చంపేట, ఉప్పునుంతల, బల్మూర్, అమ్రాబాద్ ఇతర మండలాల నుంచి రైతులు పల్లీని తీసుకువచ్చారు. మార్కెట్‌లో వ్యాపారులు, అధికారులు కుమ్మక్కై పల్లీ పంట నాణ్యతను గుర్తించకుండా ఎవరికి వారు ఇష్టానుసారంగా తక్కువ ధరలు నిర్ణయించారు. మూడు రోజుల కిందటి వరకు క్వింటాకు మద్దతు ధర రూ.7 వేల పైచిలుకు ఉండగా సోమవారం › 3వ పేజీలో





అచ్చంపేట మార్కెట్ కార్యాలయంపై రైతులు జరిపిన దాడిలో అంగీ చిరిగిన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ భర్త, ధ్వంసమైన ఆఫీస్ ఫర్నిచర్

# గ్రామాల్లోని వారే రైతుకూలీలా?

## మున్సిపాలిటీలో ఉండేవారిపై వివక్ష ఎందుకు?



ఎవరు రైతు కూలీనో, ఎవరు కాదో ఎట్ల తెలుస్తరు?

129 మున్సిపాలిటీల్లో 8 లక్షల మంది కూలీలు

నాలుగు వారాల్లోగా తగిన నిర్ణయం తీసుకోవాలి

'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'పై హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): రైతు కూలీలకు నిర్వచనం ఏమిటని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. గ్రామీణ ప్రాంతాల్లోని వారే రైతు కూలీలా, మున్సిపాలిటీల పరిధిలో ఉండే వారు కాదా అని నిలదీసింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు తీరుపై దాఖలైన ప్రజాప్రయోజన వాజ్యంపై విచారణ చేపట్టిన హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టింది. మున్సిపాలిటీల్లోని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఎందుకు వర్తింపజేయడం లేదని ప్రశ్నించింది. ఈ నెల 26న ప్రారంభించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని మున్సిపాలిటీల్లోని కూలీలకు వర్తింపజేసే వ్యవహారంపై నాలుగు వారాల్లోగా తగిన నిర్ణయం తీసుకుని తెలియజేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. చట్టప్రకారం › 2వ పేజీలో

# పెట్టుబడులను మించి కాంగ్రెస్ కట్టుకథలు!

**1.78 లక్షల కోట్ల పెట్టుబడులు నిజంగా తెస్తే సీఎం రేవంత్‌కు సన్మానం చేస్తాం**



ఈ సిపాయిలు తెచ్చిన పెట్టుబడులను చూసి మనకు అజీర్తి అయ్యిందట! మనం ఈనో తాగాల్నట! కాంగ్రెసోళ్లు పెట్టిన హోర్డింగులను చూసి నవ్వాల్నో ఏడ్వాల్నో అర్థమైతలేదు. రేవంత్‌రెడ్డి పెట్టుబడులు తెచ్చేది తక్కువ.. ప్రచారం చేసుకునేది ఎక్కువ. దావోస్ నుంచి లక్షా 78 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తెస్తే రేవంత్‌రెడ్డికి సన్మానం చేస్తం. - కేటీఆర్

అబద్ధాల్లో గోబెల్స్ వారసులు కాంగ్రెసోళ్లు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో నవమాసాలు మోసిన తల్లి బీఆర్‌ఎస్.. మంత్రసాని కాంగ్రెస్!

రేవంత్ మోసాలను ఇంటింటికీ వివరించాలి

త్వరలోనే బీఆర్‌ఎస్వీ కొత్త కమిటీలు, శిక్షణలు

బీఆర్‌ఎస్వీ క్యాలెండర్ ఆవిష్కరణ సభలో కేటీఆర్

**30న గాంధీ విగ్రహాలకు వినతులు**

420 హామీలిచ్చి 420 రోజులు పూర్తయినందున నిరసన కార్యక్రమాలకు బీఆర్‌ఎస్ పిలుపు

హైదరాబాద్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): అబద్ధాలు చెప్పడంలో కాంగ్రెసోళ్లు గోబెల్స్ వారసులుగా మారారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. డిక్లరేషన్లు, బాండు పేపర్లు, గ్యారెంటీ కార్డులు, అఫిడవిట్లు ఇవ్వడంతోపాటు నూరు రోజుల్లో 420 హామీలు అమలు చేస్తామని దేవుళ్ల మీద ప్రమాణం చేసి మరీ ప్రజలను మోసగించారని మండిపడ్డారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉంటుందో కాంగ్రెస్ ఇచ్చిన › 10వ పేజీలో



## మహారాష్ట్రలో జీబీఎస్ కలకలం

- సోలాపూర్‌లో ఒకరి మృత్యువాత
- పుణెలో వందకుపైగా కేసులు
- వెంటిలేటర్‌పై 16 మంది!

ముంబై, జనవరి 27 (నమస్తే తెలంగాణ): మహారాష్ట్రలో కొత్త వ్యాధి ఒకటి ప్రజలను భయపెడుతున్నది. గుల్లెయిన్ బారే సింగ్రోమ్ (జీబీఎస్) కేసులు వేగంగా పెరుగుతున్నాయి. పుణెలో తొలి మరణం నమోదైంది. ప్రస్తుతం రాష్ట్రంలో జీబీఎస్ కేసుల సంఖ్య 101కు పెరిగింది. 28 మందికి › 7వ పేజీలో

# 'కాళేశ్వరం'పై ఆరోపణలకు ఆధారాలేవి?

ప్రామాణికత లేని పత్రాలను పరిగణించం

ఆన్‌లైన్ సమాచారాన్ని అఫిడవిట్లో ఎలా చేర్చారు?

వ్యక్తిగత కక్షతో తప్పుడు సమాచారం ఇవ్వొచ్చు కదా!

విద్యుత్తు ఇంజినీర్ రఘుపై ఘోష్ కమిషన్ అసహనం

హైదరాబాద్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టుపై చేసే ఆరోపణలకు ప్రామాణికత ఉండాలని, కేవలం ఆరోపణలు, వాదనలను పరిగణించబోమని కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటుచేసిన జస్టిస్ ఘోష్ కమిషన్ స్పష్టంచేసింది. తాను చేస్తున్న ఆరోపణలకు తగిన ఆధార పత్రాలు లేకుండా ప్రాజెక్టుపై వ్యక్తిగతంగా పలు అంశాలను వెల్లడిస్తూ ఎలక్ట్రిసిటీ ఇంజినీర్ దాఖలు చేసిన అఫిడవిట్‌పై కమిషన్ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ చేపట్టిన బహిరంగ విచారణ బీఆర్కే భవన్‌లో సోమవారం కొనసాగింది. విద్యుత్తు జేఏసీ నేత, ఇంజినీర్ కే రఘును జస్టిస్ ఘోష్ ఈ సందర్భంగా విచారించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కరెంటు ఖర్చులతోపాటు అనేక అంశాలపై రఘు దాఖలు చేసిన అఫిడవిట్‌పై పలు ప్రశ్నలు అడిగారు. అఫిడవిట్‌లో పేర్కొన్న అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ఎక్కడి నుంచి › 11వ పేజీలో



## ప్రభుత్వ హాస్టల్‌లో విద్యార్థి మృతి › 10

స్టడీ అవర్‌లో కుప్పకూలిన భరత్

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹70

ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో 115


డ్రస్డ్ స్కిన్‌తో కిలో 199

రిటైల్ లైవ్ బర్డ్ కిలో 137

స్కిన్‌లెస్ కిలో 226

Conditions Apply.

# ఆర్టీసీలో సమ్మె సైరన్



టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యానికి సోమవారం సమ్మె నోటీసును అందించిన అనంతరం బస్‌భవన్ వద్ద నోటీసు కాపీని చూపుతున్న వివిధ కార్మిక సంఘాల నాయకులు

**యాజమాన్యానికి ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీస్**

**ప్రైవేట్ ఎలక్ట్రిక్ బస్సులను రద్దు చేయాల్సిందే**

**మొత్తం 21 సమస్యల పరిష్కారానికి డిమాండ్**

**ఫిబ్రవరి 9లోగా పరిష్కరించకపోతే సమ్మెలోకి**

హైదరాబాద్, జనవరి 27 (నమస్తేతెలంగాణ): టీజీఎస్‌ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఆర్టీసీ యాజమాన్యంతో తాడోపేడో తేల్చుకునేందుకు ఆర్టీసీ కార్మిక సంఘాలు సిద్ధమయ్యాయి. ఫిబ్రవరి 9 లోగా తమ 21 ప్రధాన డిమాండ్లను పరిష్కరించాల్సిందేనని అల్టిమేటం జారీ చేశాయి. లేకుంటే అదేరోజు › 11వ పేజీలో

# సీఎం, మంత్రుల ఇండ్ల ముట్టడి!

- పెండింగ్ బిల్లులపై ఫిబ్రవరి 5న నిరసన
- తెలంగాణ సర్పంచుల జేఏసీ హెచ్చరిక

ఖైరతాబాద్, జనవరి 27 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఇప్పటికీ పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం దుర్మార్గమని సర్పంచుల సంఘం జేఏసీ ఆవేదన వ్యక్తంచేసింది. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఫిబ్రవరి 5న సీఎం, మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించింది. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 12,769 మంది సర్పంచ్‌లు గ్రామాభివృద్ధే లక్ష్యంగా సీసీ రోడ్లు, › 11వ పేజీలో

## రాత్రివేళ సినిమాలకు మైనర్లను అనుమతించొద్దు

**అభిప్రాయపడిన హైకోర్టు ధర్మాసనం** › 2

**ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని సూచన**